

1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

8 పేజీలు | శుక్రవారం | నవంబర్ 17,2023 | www.navatelangana.com

ప్రచారంలో 'పోటాపోటీ'





- కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలు - ఇంటింటికీ ప్రచారం

నవతెలంగాణ -బల్మూరు

మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్, బీఆర్.ఎస్ పార్టీల నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో పోటాపోటీగా పాల్గొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అచ్చంపేట అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ గారి నాయకత్వాన్ని బలపర్చాలని ఈనెల 30న జరిగే ఓటింగ్ లో అర్హులైన అందరూ ఓటర్లు పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ హామీలను వెంటనే అమలు చేస్తుందని ఇంటింటి ప్రచారంలో ఓటర్లకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ ను ఈసారి ఎట్లాగైనా అధికారంలోకి తీసుకురావాలనే పట్టుదలతో తాము కృషి చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు దీమా వ్యక్తం చేస్తున్నారు. గత 15లుగా తెలంగాణలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని మూడవసారి కూడా టిఆర్ఎస్ అచ్చంపేట అభ్యర్థి గువ్వల బాలరాజును గెలిపించాలని ఆయా గ్రామాలలో కార్యకర్తలు నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుండగా ముచ్చటగా మూడోసారి అచ్చంపేట ఎమ్మెల్యేకు హ్యాట్రిక్ అందిస్తామని భీమా వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా ఎన్నికలు దగ్గర పడుతుడడంతో ఇంటింటి ప్రచార కార్యక్రమానికి కార్యకర్తలు నాయకులు ఉదయం నుండే ఇంటింటి కార్యక్రమానికి తిరిగేందుకు పోటీపడి తిరుగుతున్నారు.

మతోన్మాద శక్తులను తిరస్కరించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు



నవతెలంగాణ- కందనూలు

మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. గురువారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని సీట్లు వచ్చినా అధికారం తమదేనని బీజేపీ ప్రగల్బాలు పలుకుతున్నదన్నారు. తెలంగాణలో అటువంటి రాజకీయాలకు తావు లేకుండా ప్రజలు పూర్తిస్థాయిలో బీజీపీ, జనసేన ను తిరస్కరించాలన్నారు. మతోన్మాదంతో ప్రజల పట్ల విషం చిమ్ముతూ ప్రజా సమస్యలను పక్కదోవ పట్టిస్తూ మతోన్మాద రాజకీయాలను బిజెపి చేస్తున్నదని అన్నారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న నరేంద్ర మోడీ ఉన్న ఉద్యోగాలను తొలగిస్తున్నాడని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు శక్తులకు దేశాన్ని సర్వనాశనం చేస్తున్నాడని తెలిపారు. అటువంటి బిజెపి తెలంగాణలో ఒక్క సీటు కూడా గెలిపించకుండా ప్రజలు విజ్ఞతతో ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మతం కులం పేరుతో రాజకీయాలు చేసే పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ దేశ నాయక్ గీత బి ఆంజనేయులు మల్లయ్య శ్రీనివాస్ శ్రీ ఆంజనేయులు అశోక్ కాశన్న నరసింహ శంకర్ ఈశ్వర్ శివ వర్మ దశరథం నిర్మల తదితరులు పాల్గొన్నారు

ప్రతి ఓటరుకు ఓటర్ స్లిప్పులు అందజేస్తాం : కలెక్టర్



నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూలు జిల్లాలో శాసన సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. గురువారం ఐడిఒసి లోని వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్ హాల్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అభ్యర్థుల తుది జాబితా విడుదలైన నేపథ్యంలో రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో ఎన్నికల అధికారులకు సహ కారాలు అందించాలన్నారు. గత అక్టోబర్ 4 న ప్రకటించబడిన రెండవ ఎస్.ఎస్. ఆర్. జాబితా ప్రకారం జిల్లాలోని నాగర్ కర్నూల్ కొల్లాపూర్ అచ్చంపేట నియోజకవర్గాలలో 709076 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వారందరికీ ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమం సంబంధిత బిఎల్వోలు పంపిణీ చేస్తారని తెలిపారు. వాటి ఓటు వినియోగానికి సంబంధిత రిటర్నింగ్ అధికారి ముందస్తుగానే రాజకీయ పార్టీలకు సమాచారం అందిస్తారని తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశాలను రాజకీయ పార్టీల ప్రతినిధులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో వైయస్సార్టిపి ఎండి హుస్సేన్, బిజెపి నుండి రాజ వర్ధన్ రెడ్డి, బిఎస్పీ నుండి కే రామకృష్ణ, సిపిఐ నుండి ఎం శివ శంకర్, కాంగ్రెస్ పార్టీ నుండి డేవిడ్, ఎన్నికల డి టి రాఘవేందర్ మాలతి పాల్గొన్నారు.

ప్రజలంతా కాంగ్రెస్ వైపే

- కాంగ్రెస్ అభ్యర్థి జనంపల్లి అనిరుధ్ రెడ్డి

నవతెలంగాణ - బాలానగర్

ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని కాంగ్రెస్ అభ్యర్థి జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. 2023 ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం బాలానగర్ మండలంలోని మేడిగడ్డ తాండకుర్వగడ్డ. గ్రామ పంచాయతీలో పర్యటించిన కాంగ్రెస్ అభ్యర్థి జనంపల్లి అనిరుధ్ రెడ్డి సందర్భంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ దేవాలయాన్న దర్శించుకున్నారు... హస్తం గుర్తుకే మన ఓటు. ఉడిత్యాల గ్రామంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ ఆమెకు ఒకసారి అవకాశం కల్పించాల్సిందిగా ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా గిరిజన మహిళలతో వేడుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆ ధీమాతోనే మిమ్ములను ఓట్లు అడుగుతున్నామని ఆయన అన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని ఆయన అన్నారు. ప్రజలు ఓటర్లు మార్పు కోరుతున్నారని అందుకే కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాల్సిందిగా ఆయన కోరారు. జడ్చర్ల నియోజకవర్గం వర్గాన్ని ఒక ఆదర్శ నియోజకవర్గముగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు ప్రతి ఇది నా తండాకు వీటి రోడ్లు సిసి రోడ్లు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్. వెంకటేశ్వర రెడ్డి.సాధు వెంకట్ రెడ్డి. హరి సింగ్ నాయక్. బాలానగర్ తిరుపతి తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.



వైద్య శిబిరం విజయవంతం



మహబూబ్‌నగర్ : ఎస్ వీ ఎస్ ఆసుపత్రిలో నిర్వహించిన మధుమేహ ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనట్లు డాక్టర్ నిశాంత్ తెలిపారు. గురువారం ప్రపంచ మధుమేహ దినోత్సవ సంద ర్భంగా ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబి రాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆ స్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ రామ్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ శిబి రానికి 76 మంది పురుషులు 62 మంది మహిళలు పాల్గొన్నారు. జనరల్‌మెడిసిన్ డిపార్ట్మెంట్ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

భీంపల్లి శ్రీకాంత్‌కు పురస్కారం



మహబూబ్‌నగర్ : పాలమూరు జిల్లాకు చెందిన కవి, రచయిత, ఉపాధ్యాయులు, సాహిత్య పరిశోధకులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ కు జాతీయ సాహిత్య పురస్కారం లభించింది. సాహిత్య రంగంలో ఆయన చేస్తున్న విశిష్టసేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు విమల సాహితీ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జెల్ది విద్యాధర్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహించే ప్రదానోత్సవ కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. భీంపల్లిశ్రీకాంత్‌ను కవులు, సాహితీ ప్రియులు అభినందించారు.

నేత్రదానం..



మహబూబ్ నగర్ : జన విజ్ఞాన వేదిక మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ప్రోద్బలంతో.. బాధిత కుటుబసభ్యులు గురువారం నేత్రదానం చేశారు. వివరాలు... గండీడ్ మండలం యూటీఎఫ్ బాధ్యులు గంటా శ్రీనివాస్ సోదరుడు గంటా బాలరాజ్ హన్వాడ మండలం సల్లోనిపల్లి వాసి. వీరు కొంత కాలం నుంచి శ్వాస కోశ వ్యాధులతో బాధ పడుతూ, హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.మంగళవారం ఆయన మరణించారు. విషయం తెలుసుకున్న జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ నేత్రదాన ఆవశ్యకతను బాధిత కుటుంబ సభ్యులకు వివరించి, ఆ దిశగా వారిని ఒప్పించినట్లు తెలిపారు. బాలరాజు నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్ వారికి అందజేశామని పేర్కొన్నారు. బాలరాజు మరణించినా.. ఆయన కళ్లు ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపుతుందని, వారి కుటుంబ సభ్యులు ఎంతో దుఃఖంలో ఉన్నా .. ఉపకార దృక్పథంతోనే నేత్రదానం చేసినట్లు జన విజ్ఞాన వేదిక కమిటీ తెలిపింది.

బీఆర్‌ఎస్‌ను ఓడించండి

- సీపీఐ జిల్లా కార్యదర్శి బీ. బాలకిషన్

మహబూబ్ నగర్ : అశేష త్యాగాలు చేసి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో బంగారు తెలంగాణ ముసుగులో ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఈ సాధారణ ఎన్నికల్లో ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బీ. బాలకిషన్ అన్నారు. గురువారం మహబూబ్ నగర్ నియోజకవర్గ సీపీఐ నేతల ఎన్నికల సన్నహాక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల సంపద కలిగిన తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చి తీవ్రమైన ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా మాటల గారడితో అరచేతుల వైకుంఠ చూపిస్తూ నిత్యం ప్రజలను మోసగిస్తున్నారని అన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పే విధంగా చైతన్యం కావలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సీపీఐ మహబూబ్‌నగర్ నియోజకవర్గ కార్యదర్శి పీ.సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు డీ రాము, హన్వాడ మండల కార్యదర్శి ఎన్. శంకర్ నాయక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సీ. రాజు, మహబూబ్ నగర్ సీపీఐ పట్టణ కార్యదర్శి బీ.ఆర్.విల్సన్, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి కోటకదిరా నరసింహ, భాస్కర్, అనిల్, రాజారెడ్డి, మోహన్, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హన్వాడ మండలాన్ని సస్యశ్యామలం చేస్తాం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్‌గౌడ్





హన్వాడ : పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా సాగునీరు తీసుకొచ్చి హన్వాడ మండలాన్ని సస్యశ్యామలం చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి వీ. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని నాగినేనిపల్లి, ఇబ్రహీంబాద్ ,తిరుమలగిరి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి పదేళ్లు అయినా ఎంతో అభివృద్ధిని సాధించిందన్నారు. 60 ఏళు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఇలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంటు ఎప్పుడు వస్తుందో..ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉందని, ప్రస్తుతం 24 గంటల కరెంటుతో రైతులు సుఖసంతోషాలతో పంటలు పండించు కుంటున్నారని అన్నారు. కళ్యాణ లక్ష్మి , రైతు బీమా ఇస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వదేనని అన్నారు. ఇన్ని చేస్తున్న తెలంగాణ ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు వచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారని, అలాంటి వారి మోసానికి గురి కావద్దని కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేరటి వసంత శ్రీనివాస్, ఎంపీటీసీ లక్ష్మి అంజలి రెడ్డి , బీఆర్ఎస్ నాయకులు కురుమూర్తి గౌడ్, బెస్త యాదయ్య ,నారాయణరెడ్డిలతో పాటు మండల నాయకులు ఎంపీపీ బాలరాజ్, జెడ్పీటీసీ విజయనిర్మల రమణారెడ్డి ,సింగల్ విండో వైస్ చైర్మన్ కృష్ణయ్య గౌడ్, మాజీ జెడ్పీటీసీ నరేందర్ ,మాజీ ఎంపీపీ వడ్ల శేఖర్ ,కొండ లక్ష్మయ్య ,కొండ బాలయ్య ,జంబులయ్య ,నాగయ్య , మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి , ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరిచంద్ర నాయక్‌తో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి

ఎన్నికల ప్రచారానికి రాష్ట్రమంత్రి బీఆర్ఎస్ అభ్యర్థి వీ. శ్రీనివాస్ గౌడ్ ఇబ్రహీంబాద్ గ్రామానికి ఎన్నికల ప్రచారానికి వచ్చిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మంత్రి సమక్షంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి వడ్ల శ్రీహరి బీ ఆర్ ఎస్ లో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తిరుమలగిరిలో కాంగ్రెస్ ,బీజేపీలకి చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరారు.

అభివృద్ధిని చూసి మరొకసారి ఆశీర్వదించండి

బీఆర్ఎస్ హయాంలోనే సంక్షేమపథకాలు

గండీడ్ : గత ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలను తెలంగాణరాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని పరిగి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేశ్ రెడ్డి సతీమణి ప్రతిమా రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని జంగంరెడ్డిపల్లి, కప్లాపూర్, జానంపల్లి, మన్సుర్పల్లి,కొండాపూర్ గ్రామాల్లో ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలను, మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన పథకాలను, వివరించారు.బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ మాచారం శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, మండలాధ్యక్షుడు పెంట్యా నాయక్, మాజీ జడ్పీటీసీ లక్ష్మి, సర్పంచులు, హన్మంతు, శ్రీనివాసులు, వనజా, భూదేవి, ఎంపీటీసీ శైలజా బాలవర్ధన్ రెడ్డి, బాలకృష్ణయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి..

మిడ్జిల్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలే జడ్చర్లలో బీఆర్ఎస్‌నీ భారీ మెజార్టీతో గెలిపిస్తాయని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని వ వెల్గొమ్ముల గ్రామానికి చెందిన 20 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాజీ ఉప సర్పంచ్ కృష్ణయ్య భూషమోని దేవేందర్, బండారు రాజన్న భూషమోని బంగారు భూషమోని సురేష్, అల్లం పర్వాతాలు అల్లంశేఖర్, బండారిలాలు, బండారి యాదగిరి, బండారి రాజు, అల్లంచెన్నయ్య, భూషమోని కృష్ణయ్య, భూషమోని నిరంజన్, అల్లంమాదవులు అల్లంమధు, అల్లంశ్రీను,అల్లం పర్వాతాలు, బండారిబాలస్వామి, బండారిబాలయ్య, బండారు శేఖర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బరిగెల సుదర్శన్, జెడ్పీటీసీ శేషిరేఖ బాలు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు సుధా బాల్ రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, మండలనాయకులు, జైపాల్ రెడ్డి, మన్యం, రఘుపతి రెడ్డి, కొంగలి నాగరాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీదే అధికారం

- ఏఐసీసీ కార్యదర్శి, కర్నాటక చీఫ్ విప్ సలీం అహ్మద్



మహబూబ్ నగర్ : తెలంగాణలో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో మంచి ఆదరణ ఉందని, 75 సీట్లతో రాష్ట్రంలో అధికారంలోకి వస్తున్నామని ఏఐసీసీ కార్యదర్శి, కర్నాటక చీఫ్ విప్ సలీం అహ్మద్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో ప్రజలు మార్పును కోరుతున్నట్లు తెలిపారు. కర్నాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో గ్యారంటీ పథకాలను అమలుచేసినట్లు గుర్తుచేశారు. గ్యారంటీ పథకాలు అమలుకావడం లేదనే అబద్ధాపు ప్రచారం చేస్తున్నారని, కర్నాటకకు వస్తే చూపిస్తామని అన్నారు. నరేంద్ర మోదీ, కేసీఆర్ లు ఒక్కటేనని వీరు ప్రజలను మోసం చేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో 12 సీట్లను గెలుస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ స్వీప్ చేస్తున్నట్లు తెలిపారు. 80 శాతం ప్రజలు కాంగ్రెస్కు ఓటేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మహబూబ్నగర్ లో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ల ప్రచారం ఉంటుందని తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, నాయకులు మధుసూదన్ రెడ్డి, బెక్కరి అనిత, , లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలీ, ఫయాజ్, అవేజ్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT: MAHABUBNAGAR
O.S.NO.133 OF 2022

Between:-
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Mahabubnagar Branch rep. by its Manager
.....Plaintiff

AND

V.Kishan and another
.....Defendants

To.
V.Kishan S/o Somla, age 40 years occupation: Business, R/o.H.No. 1-10-126/11/D, Shashabgutta, Mahabubnagar Town.

Take notice that the above suit filed by the plaintiff Bank against you and another for recovery of Rs.2,88,473-00 with interest and costs and it is posted for your appearance on **24-11-2023 at 10-30 A.M.** You may therefore, appear on the above said date in person or through an Advocate duly instructed without fail.If you fail to appear the suit will be heard and decided as ex-parte

(BY ORDER OF THE COURT)
SRI.N.BAL REDDI
ADVOCATE
H.No.1-6-61/C/10 Telangana Colony, Subhashnagar, Mahabubnagar Phone No :223388
Mobile: 94403 48898

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
గద్వాల,నారాయణపేట
శుక్రవారం నవంబర్ 17,2023 www.navatelangana.com

నేడు విద్యుత్ అంతరాయం

ఉండవల్లి : అల్లంపూర్ చౌరస్తా సబ్‌స్టేషన్ పరిధిలోని 33కేవీ లైన్‌లకు తాకుతున్న చెట్లను తొలగించే పనులు జరుగుతున్నందున శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏడీ చిన్నమగబుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 33 లెవెన్ కె.వి ఉప కేంద్రాలైన మనపాడు శ్రీనగర్ శాంతినగర్ రామాపురం పెద్ద తాండ్రపాడు రాజోలి చాగాపూరు ఉండవల్లి జల్లాపురం మారమునగాల అల్లంపూర్ బీమవరం కోదండపురం శాసనములు ఆర్లగారపాడు పల్లి సబ్‌స్టేషన్లకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

నేడు బహుజన ఆశీర్వాద సభ

అయిజ : అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ కు సమీపంలోని గ్రౌండ్‌లో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం బహుజన ఆశీ ర్వాద సభ నిర్వహిస్తున్నట్లు అయిజ మండల బీఎస్పీ ఇన్చార్జి ప్రేమ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ooooooooసభకు ముఖ్య అతిథిగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు, ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ విచ్చేయుచున్నట్లు పేర్కొన్నారు. అలాగే బహుజన్ సమాజ్ పార్టీ అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ప్రసన్న కుమార్ విచ్చేస్తున్నట్లు తెలిపారు. బహుజన సోదర సోదరి మణులందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని



బీఆర్ఎస్‌లో మైనార్టీ యువకుల చేరిక

ఊట్కూర్ : మండల కేంద్రానికి చెందిన మైనార్టీ యువకులు మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కండవా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన మైనార్టీ యువకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ మైనార్టీలకు చెస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన దాదాపు 50 మంది చేరినట్లు తెలిపారు. మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గెలుపు కోసం తామంతా కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌గౌడ్ , సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, ఉప సర్పంచ్ హిబాద్ తుల్ రహమాన్, మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్ , బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరిక



ఊట్కూర్ : మండలంలోని పులిమామిడి గ్రామానికి చెందిన దాదాపు 50 మంది యువకులు బీఎస్పీ మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి వర్కటం జగన్నాథ్‌రెడ్డి సమక్షంలో బీఎస్పీలో చేరారు. మక్తల్ నియోజకవర్గంలోని గ్రామాల్లో వీజెఆర్ ఫౌండేషన్ ద్వారా వర్కటం జగన్నాథ్‌రెడ్డి చేసినా సేవా కార్యక్రమాలను గుర్తించి బీఎస్పీలో చేరడం జరిగిందని యువకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు అర్జున్‌రాజ్, పండరి చంద్రశేఖర్, పాలెం వెంకటయ్య లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలపై శ్రద్ధ వహించాలి

- నోడల్ అధికారి శంకర్ నాయక్

కోస్గి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులందరూ తరగతి వారి సామర్థ్యాలు సాధించడంలో ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని నోడల్ అధికారి శంకర్ నాయక్ సూచించారు. గురువారం మండలంలోని ముశ్రీఫా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన క్లస్టర్ స్థాయి ఉపాధ్యాయుల సమావేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో భాషా సంఖ్య సామర్థ్యాల సాధన రెండో దశ కార్యక్రమం అమలు జరుగుతున్నదని అన్నారు. చదవడం, రాయడం , చతుర్విధ ప్రక్రియలు వంటి అంశాలు విద్యార్థులు సాధించడంపై ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. నెలవారీగా అన్ని రకాల మూల్యాంకనాలు పూర్తి చేసి విద్యార్థులు సాధించిన ప్రగతి నివేదికలు ఆన్లైన్లో నమోదు చేయాలని పేర్కొన్నారు. పాఠ్యాంశాలను అవగాహన చేయడంలో వర్కుషీట్స్ పూర్తిచేయించడములో ఉపా ధ్యాయులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పాఠశాలలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, సీఆర్పీ లు జియోద్దీన్, పద్మావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అభివృద్ధిని చూసి ఆదరించండి

- ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి
- కోస్గిలో ఇంటింటా ప్రచారం



కోస్గి : తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓటు వేయాలని బీఆర్ఎస్ కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని 7,8,9,14 వార్డుల్లో ప్రతి గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. సయ్యద్ పాడ్ దర్గా నుంచి శివాజీ చౌక్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 900 కోట్లతో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అభి వృద్ధి పనులు చేపట్టామని అన్నారు. 50 పడకల ఆసు పత్రిని ప్రారంభించు కున్నామని, రెండు కోట్లతో కూర గాయల మార్కెట్ నిర్మాణం, రెండు కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పంచతంత్ర పార్కు, వైకుంఠ ధామం, కోటి రూపాయలతో నూతన బస్ స్టేషన్, బస్సు డిపో, మహబూబ్‌నగర్ –చించోలి రహదారి వెడల్పు ప నులు పూర్తవుతున్నాయని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వ్యాపారస్తులను కోరారు. ఈ కార్యక్ర మంలో మున్సిపాల్ చైర్మన్ మేకల శిరీష రాజేష్, పీఏసీ ఎస్ చైర్మన్ భీమిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్,

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్, కౌన్సిలర్లు మాస్టర్ శ్రీనివాస్ ,బాలేష్, మున్సిపాలిటీ అధ్యక్షులు మేకల రాజేష్, కోఆప్షన్ సభ్యులు ఓం ప్రకాష్, వెంకటే నర్సింహులు, విజయ్ కుమార్, లాలప్పలతో పాటు తదితరులు పాల్గొన్నారు..

మిషన్ భగీరథ నీటిలో వింతపురుగులు

- తాగునీటి కోసం ఇబ్బందుల్లో ప్రజలు
- పట్టించుకోని అధికారులు

మల్దకల్ : మండలంలోని నేతివానిపల్లి గ్రామంలో గత కొంతకాలంగా మిషన్ భగీరథ తాగునీటిలో చాలాసార్లు వివిధ రకాల వింతపురుగులు బయటకు వస్తున్నాయని, ఈ సమస్యపై గ్రామస్తులు అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పరిష్కారం చూపే నాధుడే లేరని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ నీటిలో పురుగులు వస్తున్నాయని గ్రామానికి సంబంధించిన వాటర్ మెన్ ను అడగగా తమ దగ్గర ఎటువంటి లోపం లేదని వాటర్ ట్యాంకులను శుభ్రంగానే కడుగుతున్నామని పైనుంచి నీళ్లు అలా వస్తున్నాయని సమాధానం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ సురక్షితమైన నీరు అందిస్తున్నామని చెబుతున్నప్పటికీ అలాంటిది ఏమీ లేదని మిషన్ భగీరథ నీరు మొత్తానికి పురుగులమయమైందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందిచాలని కోరుతున్నారు.



బీఆర్ఎస్‌ను గెలిపించండి

- బీఆర్ఎస్ నాయకులు

అయిజ : రైతులు, పేదల సంక్షేమాన్ని కోరే బీఆర్ఎస్‌ను మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. గురువారం అయిజ పట్టణంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడుకు మద్దతుగా అయిజ పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడును విజయం సాధించే దిశగా ప్రతికార్యకర్త పని చేయాలని అన్నారు. అలాగే ఆయన్ని గెలిపించాలని మహిళలు, యువకులు, వృద్ధులను కోరారు. అభివృద్ధి, సంక్షేమం అన్ని వర్గాల ప్రజలకు సమాన



న్యాయం చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్స్, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

బహుజన నాయకుడిని ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి గొంగళ్ల సాహితమ్మ

గట్టు : బహుజన నాయకుడిని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ సతీమణి గొంగళ్ల సాహితమ్మ కోరారు. గురువారం మండలంలోని ఆలూర్ గ్రామంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి గొంగళ్ల సాహితమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో గద్వాల నియోజకవర్గం నుంచి బహుజన నాయకుడు సింహం గుర్తు ద్వారా పోటీ చేస్తున్నారని, ఈ సందర్భంగా గద్వాల ప్రజలు అవకాశం ఇచ్చి గద్వాల కోటపైన బహుజన జెండాను ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల



పోరాట సమితి జిల్లా మహిళా నాయకురాలు రేణుక యాదవ్ మరియు గ్రామ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

మహారాజ శ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు: మిర్యాలగూడ గారి సమక్షంలో నల్లగొండ జిల్లా
O.S.No.257 OF 2021

మధ్య:
గుంజి సుబ్బారావు ....వాది
మరియు
గండుమూరి వేమోను ....ప్రతివాది

టూ ,
గండుమూరి వేమోను @ ఇవాన్ తండ్రి గోపాల్ , వయస్సు: 49 సంవత్సరములు, వృత్తి: కూలి, నివాసము: ఉప్పల గ్రామము, జోగులాంబ గద్వాల జిల్లా గారికి మీపై సదరు పై నుదహరించిన కేసులో బాకీ వసూలు నిమిత్తము రూ. 1,67,000-00 (రూపాయలు ఒక లక్ష ఆరవై ఏడు వేల మాత్రమే) దావాను దాఖలు చేసినారు. సదరు దావా లో మీకు సమన్లు చాలాసార్లు కోర్టు ద్వారా, రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా పంపిననూ, అవి తామీలు కాక వాపసు వచ్చు చున్నవి.
సదరు కేసు వాయిదా తేది: 21-12-2023 న కలదు. ఆ తేదీన సదరు వాయిదా నాడు ఉదయము గం. 10.30 నిమిషాలకు లగాయతు సదరు కోర్టులో మీరు స్వయముగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై జవాబు దాఖలు చేసుకొనవలయును. లేనిచో మీ పరోక్షములో కేసు విచారించబడును.
(కోర్టువారి అనుమతితో)

ఇట్లు
గౌరు వెంకటేశ్వర్లు
జి.సాయి కుమార్ యాదవ్
అడ్వకెట్స్, ఇంటి నెం: 26-85,
మెయిన్ బజారు, మిర్యాలగూడ,
సెల్: 9440421303
తేది:15-11-2023

వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి



నవతెలంగాణ- ఉప్పునుంతల

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కాంగ్రెస్ నేత మోపతయ్య పిలుపునిచ్చారు. గురువారం ఉప్పునుంతల మండలంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన 6 గ్యారంటీల పథకాలపై ఇంటింటికి ప్రజలకు అవగాహన కల్పించారు భాగంగానే వ్యవసాయ పొలంలో కూలీలు సువర్ణ అలివేల ఇందిరమ్మ లతో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన 6 గ్యారంటీ సంక్షేమ పథకాలను వివరించారు. వంశీకృష్ణ గెలుపు కోసం మన ప్రాంత వాసి అయిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని సంకల్పంతో నా 40 ఏళ్ల తెలుగుదేశం పార్టీ ప్రయాణాన్ని వదులుకొని కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. వంశీకృష్ణ గెలుపు కోసం ఆహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ప్రచారంలో ఆయనతోపాటు కాశన్న నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ వేప చెట్లకు వైరస్

నవతెలంగాణ - బాలానగర్



గత సంవత్సరము జనజీవనానికి కరోనా వైరస్ వచ్చినట్లుగా గత సంవత్సరం వేప చెట్లకు కూడా వైరస్ వచ్చింది ఈ సంవత్సరం కాస్త మెరుగై మళ్ళీ వేప చెట్లకు వైరస్ వచ్చింది. చిన్న పెద్ద చెట్లు కూడా వైరస్ వచ్చి చనిపోవడంతో ఇదే మీ వైరస్ అని జనం ఆశ్చర్యపోతున్నారు. వేపచెట్ల అనగా ఒక పవిత్రమైన చెట్టుగా భావిస్తున్న ప్రజలు వైరస్ రావడంతో ఇదేమి వైరస్ అని ఆందోళన చెందుతున్నారు మళ్ళీ కరోనా వైరస్ వస్తుందా ఏమని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మండలంలో ఎటు చూసినా వేప చెట్లు ఎండిన చెట్లుగా దర్శనమిస్తున్నాయి వైరస్ రావడంతో చెట్లకు ఉన్న ఆకులు మాడిమసైపోయి .

ఈ నెలాఖరు వరకూ ఎదుల పంపులను చేయాలని ఆదేశాలు

నీటి పారుదల శాఖ సి.ఇ హమీద్ ఖాన్ సమీక్ష

రేవల్లి : పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో బాగంగా నిర్మిస్తున్న ఏదుల రిజర్వాయర్ మరియు ఏదుల పంప్ హౌస్ పనులను నీటి పారుదల శాఖ సి.ఇ హమీద్ ఖాన్ సమీక్ష నిర్వహించారు. ఈ నేలాకరు వరకు నాటికి ఏదుల పంపులను డ్రై రన్ చేయాలనీ ఆదేశించటం జరిగింది. ఏదుల రిజర్వాయర్ 12 వ కిలో మీటర్ దగ్గర నిర్మిస్తున్న ఆఫ్ టేక్ స్లూస్ (తూము) పనులను పర్యవేక్షించారు, ఈ తూము ద్వారా వనపర్తి మరియు దేవరకద్ర నియోజక వర్గాల యందలి దాదాపు 40 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. గతం లో కల్వకుర్తి ప్రాజెక్ట్ ను ప్రతిపాదించినప్పుడు కేవలం నాలుగు పంపు లను మాత్రమే ప్రతిపాదించి 2,50,000 ఎకరాలకు మాత్రమే సాగు నీరు ప్రతిపాదించారు. దానికి అనుగుణం గ మూడు లక్షలకు మాత్రమే సరిపోయేటట్టు కాలువలను తవ్వారు. కాని కల్వకుర్తి ప్రాజెక్ట్ కింద దాదాపు 5 లక్షల వరకు సాగు కు ఆయకట్టు ఉండటం, తెలంగాణా రాష్ట్రము ఏర్పడ్డ తర్వాత కల్వకుర్తి ప్రాజెక్ట్ పరిధిలో కొత్తగా ఆయకట్టు చేరటం తో దాదాపు 2 లక్షల ఎకరాలకు సాగు నీరు తక్కువగా ఉంది. భవిష్యత్తు లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏదుల రిజర్వాయర్ కింద 40 వేల ఎకరాలు, వట్టెం కింద దాదాపు ఒక లక్ష 50 వేల ఎకరాలకు సాగు నీరు ఇంచేందుకు తూము ల ను ఏర్పాటు చేయటం జరుగుతుంది. దీనికి తగ్గట్టు గానే తూము ల నిర్మాణం పూర్తి దశ లో ఉంది. ఏదుల పంపులను ప్రారంభించే నాటికి ఆఫ్ టేక్ స్లూస్ (తూము) పనులను పూర్తి చేయాలనీ శాఖ సి.ఇ హమీద్ ఖాన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ సి.ఇ హమీద్ ఖాన్ , ఎస్ఇ విజయ భాస్కర్ రెడ్డి, డిఇఇలు సత్యనారాయణ గౌడ్, విజయ లక్ష్మి పాల్గొన్నారు.

పనిచేసిన వారికే ప్రజల ఆదరణ

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





నవతెలంగాణ- వనపర్తి

పని చేసిన వారిని ప్రజల ఆదరిస్తారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఖిల్లాఘణపురం మండలంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. " సాగునీళ్లు తెచ్చాం పంటలు పండుతున్నాయన్నారు. రైతుబంధు, రైతు భీమా, ఉచిత కరంటు ఇస్తున్నాం .. ఆసరా ఫించన్లతో అండగా నిలుస్తున్నామని మంత్రి అన్నారు. వలసెల్లిన ప్రజలు నేడు తిరిగి ఊళ్లకు చేరారన్నారు. ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రైతుభీమా పథకం అమలు చేస్తున్న దన్నారు. పైరవీకారులకు తావులేకుండా, ఏ కార్యాల యాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా నేరుగా ఆ రైతు కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందు తున్న దన్నారు. మిగిలిపోయిన వారందరికీ ఫించన్లు అందిస్తా మన్నారు. మిగిలిపోయిన సీసీ రహదా రులు నిర్మిస్తా మన్నారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్ర మాలతో గ్రామాలు బాగుపడుతున్నాయన్నారు. ఇవన్నీ నిజమైతే నాకు అండగా నిలిచి ఓటేయాలని కోరారు. పేదలకు రూ.400కే గ్యాస్ సిలిండర్,రూ.200 ఫించన్ రూ. 2016 చేశాం. రూ.2016 ఫించను రూ.5000 వేలకు పెంచుతామన్నారు. పదేళ్ల కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన ఉద్యోగాలు 32 వేలు .తొమ్మిదిన్నరేళ్లలో తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలు లక్ష 62 వేలు .. మరో 90 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే గతంలో ఉన్న పరిస్థితులే పునరావృతం అవుతాయన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా ముఖ్యమంత్రి సహాయనిధి నిధులు తీసుకువచ్చానన్నారు. తెలంగాణలో కరంటు కష్టాలు లేకుండా చేసుకున్నా మన్నారు. భవిష్యత్తులో ఆహారశుద్ది పరిశ్రమలతో ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ప్రజలు అడిగిన పనులన్నీ చేసి చూపించానన్నారు. ఓట్లేసిన, ఓట్లేయని వారికందరికీ పనులుచేశాను. మిగిలిన పనులను చేసి చూపిస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక్కొక్క మెట్టు ఎదుగుతున్నామన్నారు. గ్రామాలు నేడు పాడిపంటలతో ప్రశాంతంగా ఉన్నాయి .. రెక్కల కష్టంతో ఎవరి కాళ్ల మీద వారు బతుకుతున్నారు. జెడ్పిటిసి సౌమ్య నాయక్, నాయక్ , మండలం పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, , రాష్ట్ర డైరెక్టర్ లక్ష్మారెడ్డి, రంగా రెడ్డి పురుషోత్తం, కార్మిక సంఘం అధ్యక్షులు విక్రమ్, సర్పంచులు మణెమ్మ, శ్రీలత, నిర్మల, కృష్ణవేణి, గోపాల్ నాయక్, శాంత సైయులు, శాంతి భాయి , ఇందిరా,ఉమ, అరుణ, మధు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలి

- ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి
- కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ -కల్వకుర్తి

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మాడుగుల మండలంలోని ఆర్కపల్లి, నర్సంపల్లి తదితర గ్రామాలలో గురువారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సంపల్లి గ్రామ సర్పంచ్ హనుమ నాయక్ కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతకుముందు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుందని ఈ నేపథ్యంలోనే నాయకులు కార్యకర్తలు సైనికుల మాదిరిగా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అధికార పార్టీ అభ్యర్థి చేతగానితనం వల్ల నియోజకవర్గం అభివృద్ధి విషయంలో పూర్తిగా వెనుకబడిపోయిందని ఆయన మండిపడ్డారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పూర్తి చేయించడంలో ఆయన నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయడమే కాకుండా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయించి నియోజకవర్గం లో ప్రతి ఎకరాకు సాగునీరు అందించి తీరుతానని అన్నారు. రాజధాని నగరానికి కల్వకుర్తి ప్రాంతం అతి దగ్గరలో ఉన్నందున ఇక్కడ విద్యాసంస్థలు స్థాపించేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. నియోజవర్గంలో విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు సాగునీరు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. అధికార పార్టీ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోతే మన ప్రాంతం అభివృద్ధిలో మరింత వెనుకబడే అవకాశం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేసి తీరుతుందని చెప్పారు. ఎమ్మెల్యే సొంత గ్రామంలోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఎంతో అట్టహాసంగా శంకుస్థాపన చేసి ఇప్పటివరకు పూర్తి చేయలేదని గుర్తు చేశారు. అలాంటి వారిని ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఉండదని అన్నారు. బిజెపి నాయకులు 10 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉండి నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరూ అండగా ఉండి నన్ను ఆశీర్వదించాలని కసిరెడ్డి నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు.



మద్యం, వస్తువుల రవాణా పై ప్రత్యేక దృష్టి పెట్టాలి : మితేష్ మిశ్రా

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లాలోనీ మూడు నియోజకవర్గాల్లో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని నాగర్ కర్నూల్ సాధారణ ఎన్నికల పరిశీలకులు మితేష్ మిశ్రా అన్నారు. గురువారం కేంద్ర ఎన్నికల కమిషన్ నుండి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ వ్యాస్ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో నియమితులైన అబ్జర్వర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివరాలు సేకరించారు.డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితీష్ వ్యాస్ మాట్లాడుతూ గత అనుభవాల దృష్ట్యా తెలంగాణలో ఎన్నికలు సున్నితంగా ఉంటాయని అందువల్ల కేంద్రం నుండి పంపిన ఎన్నికల పరిశీలకులు అందరూ ఏపటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సర్వైకల్ స్టాటిస్టికల్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 24 గంటలు పనిచేసే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న సాధారణ ఎన్నికల పరిశీలకులు మితేశ్ మిశ్రా మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో ఎలాంటి ఇబ్బందులూ లేవని, ఎన్నికల నిబంధనల మేరకు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం నిర్వహిస్తామని తెలిపారు.నాగర్ కర్నూల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో వ్యయ పరిశీలకులు భేరా రామ చౌదరి ఐఆర్ఎస్, కొల్లాపూర్ అచ్చంపేట సాధారణ ఎన్నికల పరిశీలకులు సతీష్ కుమార్ ఐఏఎస్, జిల్లా పోలీస్ అబ్జర్వర్ డాక్టర్ ఇలియాస్ కే.పి.ఏ ఐపీఎస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు పట్టం కట్టండి

- ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి
- దేశంలోనే నెంబర్ వన్‌గా తెలంగాణ అభివృద్ధి
- ఎమ్మెల్సీ గోరటి వెంకన్న



నవతెలంగాణ- తెలకపల్లి

తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధిలో దూసుకుపోతుందని దానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమం అని పార్టీ ప్రజలకు ఎన్నో రకాల ప్రజాఉపయోగపతకాలను అందించిందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న లు అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని పర్వతాపూర్, గౌరారం, దాసుపల్లి, బొప్పల్లి, వట్టిపల్లి, ఆలేరు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చాక బడుగు ,బలహీన వర్గాల మరియు రైతుల సంక్షేమానికి ఎంతో కృషి చేసిందని అన్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించి పసిడి సిరులతో ఆహార ధాన్యాలతో స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దన్నారు. మరింత అభివృద్ధి కోసం మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమాలను ప్రజలకు వివరించి మరొకసారి ఎమ్మెల్యేగా మర్రి జనార్దన్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గోరటి వెంకన్న తో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బైకాని శ్రీనివాస్ యాదవ్ ,నియోజకవర్గ నాయకులు నాగం శశిధర్ రెడ్డి, ఎంపీపీ కొమ్ము మధు, మాజీ జెడ్పిటిసి మండల పార్టీ అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ డి భాస్కర్ రెడ్డి వివిధ గ్రామాల ఎంపిటిసిలు సర్పంచులు పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌ను గెలిపించండి

- పెబ్బేరు ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి మెగా రెడ్డి



నవతెలంగాణ- పెబ్బేరు

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియాగాంధీ రుణం తీర్చుకోండి అని వనపర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి టీ మేఘారెడ్డి అన్నారు. గురువారం పెబ్బేరు పురపాలక కేంద్రంలో ఎన్నికల ప్రచారం లో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చౌరస్తానందు ఆయన మాట్లాడుతూ అమరుల ఆత్మ బలిదానాలను చూసి తెలంగాణ తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని ఆయన గుర్తు చేశారు. గడిచిన రెండు పర్యాయాలు బీఆర్ఎస్ పార్టీకి అధికారమిస్తే అవినీతికి పాల్పడి రాష్ట్రాన్ని అప్పుల పాలుగా చేశారన్నారు. రాష్ట్రం ఏర్పాటు చేసిన సోనియాగాంధీకి రుణం తీర్చుకొని తెలంగాణలో పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. రాష్ట్రమంతా కాంగ్రెస్ గాలి వీస్తుందన్నారు. అధికార పార్టీ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేస్తామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు పథకాలు అనుకూలంగా ఉన్నాయని 30 తారీఖున జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే నిజాయితీగా పనిచేసే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నారు. మెగా రెడ్డి పర్యటనకు పెబ్బేరు ప్రజలు స్వాగతం పలికారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మెగా రెడ్డి గెలుపు కోసం యువకుడి పాదయాత్ర

వనపర్తి కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి మెగా రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ చెలిమిళ్ళ గ్రామానికి చెందిన గోవిందు అనే యువకుడు గురువారం పాదయాత్ర చేపట్టాడు. చెలిమెల్ల నుండి అలంపూర్ జోగులాంబ ఆలయం వరకు పాదయాత్ర ప్రారంభించారు. యువకుడికి కాంగ్రెస్ శ్రేణులు జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు.

లక్ష్మారెడ్డి ఇంటింటికీ ప్రచారం



నవతెలంగాణ-బాలానగర్

రాజాపూర్ మండల పరిధిలోని రంగారెడ్డిగూడ, గుండ్లపొట్లపల్లీ, బీబీనగర్, నాన్ చెరువుతండా గ్రామాల్లో గురువారం పర్యటిస్తూ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి,జడ్చర్ల బాజీ ఎమ్మెల్యే ఎంచంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కాంగ్రెస్ వస్తే మళ్లీ చీకటి రోజులే వస్తాయి... గత ప్రభుత్వాలు కనీసం తాగునీళ్లయిన ఇచ్చాయా?...రైతుల గోసను ఎవరైనా పట్టించుకున్నారా... దేశంలో ఎక్కడలేని విధంగా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నా ఏకైక రాష్ట్రం తెలంగాణ..మళ్లీ మన కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విడతలవారీగా పెన్షన్లు ఐదువేలకు పెంచుతాం.. రైతుబంధును ఏడాదికి ఎకరాకో 16 వేలకు పెంచుతాం.. ప్రతి ఇంటికి ఐదు లక్షల కేసీఆర్ బీమా పథకాన్ని వర్తింపజేస్తాం..గత తొమ్మిదేళ్ల పాలన చూశారు.. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు మీ ముందరే ఉన్నాయి ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోండి. ఎలక్షన్లప్పుడు వచ్చి ఉచిత హామీలు ఇచ్చే టూరిస్టుల మాటలు నమ్మి మోసపోయి గోసపడొద్దు...కారు గుర్తుకు ఓటు వేసి భారి మెజారిటీతో గెలిపించండి అని కోరారు.ఆయన వెంట డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి జిసిసి చైర్మన్ వాల్యా నాయక్ మాజీ ఎంపీపీ ఏ నరసింహులు రాజాపూర్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బుచ్చిరెడ్డి మండల పరిషత్ ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు మహిపాల్ రెడ్డి రమేష్ నాయక్ మోహన్ నాయక్ జడ్పిటిసి తోపాటు పలువురు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి బీరం



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

దేవునితిరుమలాపూర్ గ్రామంలోని బొల్లెచిన్న నిరంజన్ ఆహ్వానం మేరకు ఆయన పెద్ద కుమారుడైన ఉదయ్ కుమార్ వివాహ వేడుకల్లో గురువారం ఎమ్మెల్యే అభ్యర్థిబీరం హర్షవర్ధన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పిలిచిన వెంటనే వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట గ్రామ ఎంపిటిసి ప్రతాపరెడ్డి, పిల్లివిజ్ఞాయ, సింగల్ విండో డైరెక్టర్ పిల్లి యాదగిరి, బొల్లెచంద్రశేఖర్ ,బొల్లె భాస్కర్, కేశంపేట స్వామి, ఏదుల కురుమయ్య,కేశంపేట రాములు, నాగరాజ్, పిల్లి సత్యం, అనవాని శ్రీనివాసులు, బిజినపల్లి ఈశ్వరయ్య ,కృష్ణ ,రాజు, పిల్లి వెంకటస్వామి, బిజినపల్లి వెంకటయ్య, పిల్లి శివుడు, మిద్దె ఉత్తయ్య తదితరులు ఉన్నారు.

ఎన్నికల వ్యయ నిబంధనలు పాటించకుంటే చర్యలు

- జనరల్ అబ్జర్వర్ మిథిలేష్ మిశ్రా



నవతెలంగాణ-కందనూలు

ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల కమిషన్‌కు ఖర్చు వివరాలు ఇవ్వాల్సి ఉంటుందని, ఎన్నికల ఫలితాలు వెల్లడైన 30 రోజుల్లోగా అభ్యర్థి ఖర్చు వివరాలు పూర్తి లెక్కలతో సమర్పించాలి, లేకుంటే ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 10ఏ నిబంధన కింద కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుంది. మూడేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధిస్తుందని నాగర్ కర్నూల్ జిల్లా వ్యయ పరిశీలకులు భేరా రామ్ చౌదరి శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు స్పష్టం చేశారు.గురువారం నాగర్ కర్నూల్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కేంద్ర ఎన్నికల పరిశీలకులు మిథిలేష్ మిశ్రా, భేరారామ చౌదరి లు సమావేశం నిర్వహించారుఈ సమావేశంలో వ్యయ పరిశీ లకులు భేరా రామ చౌదరి మాట్లాడుతూ......అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారానికి వినియోగించే వాహనాల విషయంలోనూ అభ్యర్థి ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దని, ప్రతి వాహనానికి సంబంధిత ఎన్నికల అధికారి నుంచి పర్మిట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. పర్మిట్ పొందిన వాహనాల నిర్వహణ వ్యయం ఖర్చును రోజు వారీ లెక్కల్లో తప్పనిసరిగా వివరించాలని, ఇక పర్మిట్ లేని వాహనాలు ఉపయోగిస్తే అభ్యర్థి అనధికారికంగా ప్రచారం నిర్వహిస్తున్నాడని పరిగణించి, భారత శిక్షాస్మృతిలోని అధ్యాయం 9ఏ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. వెంటనే ప్రచారం నుంచి అభ్యర్థిని ఉపసంహరిస్తారని తెలిపారు.ఎన్నికల ఖర్చుల విషయంలో లెక్క పక్కాగా ఉండాలన్నారు. చేసిన ప్రతి పైసకు సరైన ఆధారం చూపాలని, ప్రతి వ్యయానికి సంబంధించిన రశీదులు, ఓచర్లు తప్పకుండా సేకరించి పెట్టుకోవాలన్నారు. ప్రతి వాహన వ్యయమూ పరిగణనలోకే వస్తుందన్నారు. ఎన్నికల ప్రచారానికి ఒక అభ్యర్థి ఎన్ని వాహనాలైన వాడవచ్చు. ఎన్ని వాహనాలు వాడాలనుకుంటున్నదీ, ఏయే ప్రాంతాల్లో ప్రచారానికి తిరగబోతున్నది ఆ వివరాలను పర్మిట్ల కోసం అభ్యర్థి రిటర్నింగ్ అధికారి పర్మిట్ పొందిన వాహనాల నిర్వహణ ఖర్చును రోజువారీ ఎన్నికల ఖర్చు నమోదు చేసే రిజిస్టరులో చేర్చాలని సూచించారు.

రూ.10 వేలకు కుదింపు

అభ్యర్థులు ఎవరి నుంచి కూడా నగదు రూపంలో రూ.2 వేలకు మించి విరాళాలు తీసుకోవడానికి వీల్లేదు. అంతకు మించిన విరాళాలను చెక్కు రూపంలో స్వీకరించాల్సిందే. ఇప్పటి వరకు రోజుకు గరిష్టంగా రూ.20 వేల వరకు ఖర్చులను నగదు రూపంలో చేసుకోవడానికి అనుమతి ఉండగా, తాజాగా రూ.10 వేలకు తగ్గిస్తూ మార్గదర్శకాలు జారీ చేసింది. రోజువారీ ఖర్చు రూ.10 వేలకు మించితే చెక్కులు/డీడీలను వినియోగించక తప్పని పరిస్థితి ఏర్పడింది. పోటీలో ఉన్న అభ్యర్థులందరికీ ఎన్నికల ఖర్చు రాయడానికి రిటర్నింగ్ అధికారి మూడు రిజిస్టరును అందచేస్తారు. నామినేషన్ దాఖలు చేసిన రోజు నుంచి ఫలితాలు ప్రకటించే తేదీ వరకు (రెండు రోజులూ కలిపి) అయిన వాస్తవ ఎన్నికల ఖర్చును ఎప్పటికప్పుడు అందులో నమోదు చేయాలన్నారు. ఫలితాలు ప్రకటించిన తర్వాత 30 రోజులలోగా అభ్యర్థుల ందరూ వాస్తవ ఎన్నికల వ్యయ రిజస్టరును జిల్లా ఎన్నికల అధికారికి సమర్పించాలని తెలిపారు. ఎన్నికల వ్యయ నిర్వహణ కోసం ఒక 'కరెంట్ అకౌంట్' బ్యాంకు ఖాతాను ప్రారంభించాలన్నారు. అభ్యర్థి పేరుతో విడిగా కానీ, ఎన్నికల ఏజెంట్‌తో కలిసి జాయింట్‌గా ప్రారంభించవచ్చు. నామినేషన్ దాఖలుచేసేటప్పుడే రిటర్నింగ్ అధికారి(ఆర్.ఓ)కి ఈ బ్యాంకు ఖాతా వివరాలు తెలియచేయాలి. జర్నల్ అబ్జర్వర్ మితిలేష్ మిశ్రా మాట్లాడుతూ...... అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలన్నారు. ర్యాలీలు సభలు సమావేశాల నిర్వాణ పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు.అభ్యర్థుల ప్రసంగాలలో వ్యక్తిగతంగా దూషణలకు దిగకూడదని సూచించారు.ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయడం జరుగుతే చర్యలు ఉంటాయన్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో ఉన్న 108 సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాలను తాను స్వయంగా సందర్శించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి సందేహాలు ఉన్న తమను సందర్శించాలని సూచించారు.అభ్యర్థులకు అందజేసిన ఎన్నికల నియమ నిబంధన మ్యానువలను తూచా తప్పనిసరిగా చదివి పాటించాలన్నారు.అభ్యర్థులపై ఏవైనా నేల చరిత్రలు ఉంటే ఈ నెల 28 లోపల మూడుసార్లు పత్రిక మరియు మీడియా మాధ్యమాల ద్వారా ప్రకటనలు ఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారి వెంకట్ రెడ్డి పోటీలు ఉన్న అభ్యర్థులు అభ్యర్థుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

6

నాగర్ కర్నూల్

శుక్రవారం | నవంబర్ 17, 2023 | www.navatelangana.com

19న ప్రజా ఆశీర్వాద సభ



నవ తెలంగాణ కందనూలు

జిల్లా ఏర్పాటు, పాలమూరు ఎత్తిపోతల, మెడికల్ కళాశాల ఏర్పాటులాంటి అభివృద్ధి సీఎం కేసీఆర్ సహకారంతో జరిగింది లక్ష మందితో భారీ బహిరంగ సభ ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి ముచ్చటగా మూడోసారి 60వేల మెజారిటీతో ఖాయం అని మర్రి జనార్దన్ రెడ్డి బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అన్నారు ఆరు నెలలుగా ప్రజల్లో ఉన్నాను ఈ పదేళ్లలో చేసిన అభివృద్ధి వివరించా...ఏం చేస్తానో చెప్పానుగెలిచాక ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలలు, ఐటీ హబ్, పరిశ్రమలు ఏర్పాటు చేస్తానుమూడోసారి హ్యాట్రిక్ గెలుపు ఖాయంప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లా...ప్రజలు బీఆర్ఎస్‌ను, నన్ను గెలిపిస్తామని అంటున్నారు. నేను చేసిన సేవకు అత్యధిక మెజారిటీ ఇస్తారు.ఈ కార్యక్రమంలో.డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్, జెడ్పీటీసీ శ్రీశైలం పాల్గొన్నారు.

ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలం వెల్టూర్ గ్రామంలో గురువారం కాంగ్రెస్ ఎన్నికల ఇంటింటా ప్రచారం చేస్తూ నల్లమల్ల ముద్దుబిడ్డ స్థానిక నేత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారి మద్దతుగా గడపగడపకు కాంగ్రెస్ పార్టీ యొక్క ఎన్నికల ప్రధాన హామీలను, మరియు ఆరు గ్యారెంటీ పథకలకు సంబంధించిన విషయాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తూ... వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ని అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు...ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోనివెన్నచర్ల గ్రామనికి చెందిన తప్పేట బంగారమ్మ అనే మహిళ ప్రమాదవశత్ ఆమె తోడ భాగంలో ఎముక విరిగి నాగర్ కర్నూల్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటున్నారు. విషయం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అనుచరులు వి. బాలింగాచారి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ తెలిపారు. ఆయన వెంటనే స్పందించి బాధ్యత కుటుంబానికి 5000 రూపాయలఆర్థిక సహాయం అందజేశారు. గురువారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. మెరుగైన చికిత్స నిమిత్తం 5వేల రూపాయలను బాదితురాలు కుటుంబ సభ్యులకు వి. బాలింగాచారి, జంగం పెద్ద నాగరాజు అందజేశారు. ఆపద సమయంలో తమను ఆదుకున్న ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం.

వంగూరు : వంగూరు మండల కేంద్రంతో పాటు చౌదరిపల్లి సర్వారెడ్డిపల్లి తండా పోతారెడ్డిపల్లి గ్రామాలలో జోరుగా బిఆర్ఎస్ ప్రచారాన్ని గురువారం చేపట్టారు .ప్రతిపక్షాలకు తిరుగులేకుండా కారు సర్కారు ప్రచారం సాగుతుంది అని టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు గణేష్ రావు అన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో టిఆర్ఎస్ ప్రచారం ముమ్మరంగ సాగుతుంది అని, టిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. మూడవసారి ముచ్చటగా ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజుని గెలిపించి వారికే పట్టం కడతామని వారు అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పేద ప్రజలకు మేలు చేశాయని తెలిపారు. రైతుబంధు రైతు బీమా కళ్యాణ లక్ష్మి ఉచిత విద్యుత్ సాగు తాగు నీరు ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కెసిఆర్ ది అని అన్నారు . కావున దుడ సంకల్పంతో గడపగడప తిరుగుతూ టిఆర్ఎస్ ప్రచారాన్ని ముమ్మరంగా చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్స్ సభ్యులు అమీద్ హరినాథ్ ఎల్లా గౌడ్, జంగయ్య నారమోని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'వర్గీకరణ బిల్లును పాస్ చేస్తే సహించేది లేదు '

తెలకపల్లి : ఎస్సీల మధ్య ఉన్న ఐక్యతను దెబ్బతీసేందుకే రాజకీయ పార్టీల నాయకులు వర్గీకరణ అంశం ముందుకు తీసుకువచ్చారని ఎస్సీ వర్గీకరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తే సహించేది లేదని జాతీయ మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చింత సత్తి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వర్గీకరణ అంశం కేవలం రాజకీయ స్వార్థంతో ఓట్లు దండుకోవడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, నాయకులు ఎన్నికలు వచ్చిన సమయంలో వర్గీకరణ అంశం గుర్తొచ్చే విధంగా ప్రజలను మాయ చేసి మభ్యపెట్టి ఎస్సీలోని 59 ఉపకులాలు ఉంటే, కేవలం మాల మాదిగల మధ్య వైరాన్ని సృష్టించి పెను ప్రమాదాలను ఘర్షణలకు, అన్నదమ్ముల ఉన్నటు వంటి అన్యోన్యతకు భంగం కలిగించే విధంగా రాజకీయాల పార్టీల అధినాయకత్వం పని చేస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి, సామ మహేష్ జిల్లా నాయకులు, మద్దెల చంటి , తుమ్మ చరణ్, తుమ్మ, బొందయ్య , గాజుల రామస్వామి, భాస్కర్,చరణ్, కురుమయ్య, ముద్దమొని రాములు, కలమంద విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

తెలంగాణ లక్ష్యసాధన కాంగ్రెస్ పార్టీకే సాధ్యం : ఎంపీపీ

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

సోనియా గాంధీ ఈ లక్ష సాధన కోసం ప్రత్యేక తెలంగాణ ఇచ్చిందో ఆ లక్ష్యసాధన నెరవేర్చడం ఒక కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చంద్రకల్ గ్రామ నాయకులు, కార్యకర్తలు సూర్య ప్రతాప్ గౌడ్ మరియు మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్ రావు సమక్షంలో పొట్లపల్లి వెంకటేశ్వరావు, వసంతం శివ శంకర్, చిన్నోళ్ల రాముడు, పెద్దరాముడు, గడ్డి గోపుల శివ, బర్రెల నరేష్, బర్ల కమలాకర్, సైదులు, వీరితో పాటు 50,మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మరియు మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు సాదరగా పార్టీలోనికి ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ వారు ప్రజలను ప్రలోభాలకు, భయభ్రాంతులకు, వచ్చిన పథకాలూ రావని తప్పుడు మాటలు చెప్పి వివిధ ప్రలోభాలకు గురిచేసి బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్నారని, వారు అన్నారు. వారి పద్ధతి



నచ్చక తిరిగి కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది, ప్రధోబాలకు లొంగే స్థితిలో ప్రజలు లేరని వారికి త్వరలోనే బుద్ధి చెప్పడానికి మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరారని వారు అన్నారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలులో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగయ్య, ఉప సర్పంచ్ చిన్నయ్య , సీనియర్ నాయకులు ఎ దిరపల్లి కాశన్న ,బోల్గం శ్రీనివాసులు, విరాశివాజీ,పర్వతాలు , బంగారయ్య , వార్డ్ మెంబెర్,సీతారాం, శ్రీను, పర్వతాలు, సాయిబాబా, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

మానవుని జీవన విధానంలో ప్రకృతి పాత్ర : డీఈఓ

నవతెలంగాణ కందనూలు

గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మరియు గాంధీ జ్ఞాన ప్రతిష్టాన్ వారు తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల వేదిక ఆధ్వర్యంలో జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవం సందర్భంగా మానవుని జీవన విధానంలో ప్రకృతి పాత్ర అనే అంశంపై మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు జిల్లాస్థాయిలో నేడు నేషనల్ హై స్కూల్ నాగర్ కర్నూల్ నందు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు మాట్లాడుతూ ప్రకృతిలో మానవుడు ఒక భాగమని ప్రకృతిని కాపాడుతూ పోతే మానవుని జీవితం అంత సుఖంగా ఉంటుందన్నారు. ప్రకృతి నాశనం చేస్తే మానవుని జీవితం దుర్భరమవుతుందని, ప్రపంచంలోని సకల జీవరాసులు సుఖ సంతోషాలతో ఉండాలంటే ప్రకృతిని కాపాడుకోవడం ఎంత అవసరమని అది విద్యార్థి జీవితం నుండి అలవాడాలని అన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణయతలుగా వహీద్ ఖాన్, ఉపాధ్యాయులు మురళి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి,సోషల్ ఫోరం సభ్యులు కృష్ణకుమార్, నిరంజన్, గోపి వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

'సమస్యలను తక్షణమే పరిష్కరించాలి '



నవతెలంగాణ - తిమ్మాజిపేట

సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి సూచించారు. మండల కేంద్రం తిమ్మాజిపేటలోని రైతు వేదికలో గురువారం మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మండల సర్వసభ్య సమావేశం ఎలాంటి చర్చలు జరపకుండా సాదాసీదాగా ముగిసింది అనిపించారు. రబి పంట వేసుకునే రైతులకు వర్షా పరిస్థితిలు ఏర్పడే పరిస్థితి ఉందని అదేవిధంగా కేఎల్ఐ ద్వారా వచ్చే నీరు కూడా తగ్గిపోయేలా ఉందని ముందుగానే రైతులను అప్రమత్తం చేసినట్లయితే ఏ పంట వేసుకోవాలో రైతులు ఆలోచిస్తారని ఆయన అన్నారు సమావేశం ప్రారంభం కాదని మండల విద్యాధికారి శ్రీనివాసులు మధ్యాహ్న భోజనం తో పాటు సీఎం ప్రవేశపెట్టిన అల్పాహారం 26 పాఠశాలల్లో ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలకు నియోజకవర్గ అభివృద్ధి నిధులకు సంబంధించి 395 పనులకు గాను నిధులు మంజూరయ్యాయని ఇప్పటికే 137 పనులు పూర్తి చేసామని ఎన్నికల అనంతరం పెండింగ్ లో ఉన్న 238 పనులను చేపడతామని ఏఈ రెడ్డప్ప వివరించారు .బావాజీ పల్లి గ్రామంలో గంగిరెద్దుల వాడ కాలనీకి విద్యుత్ స్తంభాలు ఇవ్వాలని మూడు నెలలుగా విద్యుత్ అధికారులకు చెబుతున్న పాటించుకోవడంలేదని వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల నిబంధన అంటే కాలనీలో విద్యుత్ సరఫరా చేసి వీధిలైట్లు వేయకూడదా ఆని ఆయన ప్రశ్నించారు మన్యా నాయక్ తండాలో వ్యవసాయ పంటలకు తాండా వాసులకు ఒకే ఒక విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో గ్రామపంచాయతీకి విద్యుత్ బిల్లు అధికంగా వస్తుందని పంచా యతీ కార్యదర్శి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో మొక్కల పెంపకం కేంద్రాలలో మొక్కలను పెంచు తున్నామని ఈ మేరకు బ్యాగ్ ఫిల్లింగ్ కార్యక్రమాన్ని చేస్తున్నట్లు ఏపీవో నర్సింలు తెలిపారు మండల సర్వసభ్య సమావేశానికి గతంలో సర్పంచులు హాజరై తమ సమస్యలపై గళం విప్పేవారు కానీ 26 మంది సర్పంచులకు కేవలం ఇద్దరి సర్పంచులు మాత్రమే హాజరయ్యారు ఈ సమావేశాల్లో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ ఎంపీడీవో కరుణశ్రీ ఎంపీ ఓ బ్రహ్మాచారి ఏవో కమల్ కుమార్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

మద్యం అమ్మకాలపై పర్యవేక్షణ తప్పనిసరి

తిమ్మాజిపేట : ఎన్నికల సమయంలో మద్యం అమ్మకాలపై పర్యవేక్షణ తప్పనిసరిగా ఉంటుందని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దత్తురాజ్ గౌడ్ అన్నారు. తిమ్మాజీపేట మండల కేంద్రంలోని ఉమ్మడి జిల్లాకు మద్యం సరఫరా చేసే మద్యం డిపోను గురువారం డిప్యూటీ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ నెలవారి అమ్మకాలలో హెచ్చుతగ్గులు సహజమే నన్నారు. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున గ్రామాలలో అందరి సహకారంతో బెల్టు దుకాణాలు పూర్తిగా బంధు అయ్యా యన్నారు. అంతకు ముందు కార్యాలయంలో ఆయన రికార్డు లను డిపోలో నిల్వ ఉన్న స్టాక్ ను పరిశీలించారు. అలాగే సరఫరా అవుతున్న మధ్యాన్ని పరిశీలించారు. ఆయన వెంట డిపో ఇంచార్జ్ మేనేజర్ లచ్చయ్య ఎక్సైజ్ ఎస్సై అనుదీప్ సిబ్బంది ఉన్నారు.

బహుజన సమాజ్ పార్టీని గెలిపిద్దాం

తెలకపల్లి : బడుగు బలహీన, అల్ప సంఖ్యాక వర్గాల అభివృద్ధి కోసం ఈ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీని ఆశీర్వదించి గెలిపించాలని బీఎస్పి పార్టీ మండల అధ్యక్షులు రెడ్డపాకుల శివశంకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేగా బీఎస్పీ పార్టీకి చెందిన కొత్తపల్లి కుమార్ ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారినవర్గాల అభ్యున్నతి లక్ష్యంగా ఎన్నికల బరిలో నిలిచిన బహుజన సమాజ్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పి జిల్లా నాయకులు సృజన మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లోకి చేరిక

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండల జనసేన పార్టీ అధ్యక్షులు తిక్కల శివ గురువారం డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.. అచ్చంపేట ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతో సాధ్యం అవుతుందని భావించి కాంగ్రెస్ పార్టీలో చేరుతునట్టు ప్రకటిం చారు. తమ వంతుగా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ గెలుపు కోసం పనిచేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు శేఖర్ గౌడ్,భాస్కర్, అర్జున్, శివ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ గుడి కి భూమి పూజ

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలంలోని సూర్యతాండ గ్రామంలో గురువారం ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి అచ్చంపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ తాండా గిరిజన వాసులు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కట్ట అనంత రెడ్డి, ఎంపిపి అరుణ నర్సింహా రెడ్డి,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి, వెలటూర్ ఎంపిటిసి రంగారెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు తిరుపతయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ ఇంచార్జి శేఖర్ గౌడ్,ప్రశాంత్ రెడ్డి, యాదిరెడ్డి,చంద్రమౌళి, కృష్ణయ్య, మొగిలయ్య తదితరులు పాల్గొన్నారు.

' గెలిచే పార్టీకే ఓటేయండి'

నవతెలంగాణ - తాడూర్

గెలిచే పార్టీకి ఓటేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యారా రమేష్ అన్నారు. తాడూరు మం డల కేంద్రంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ఓటు వేసి అభివృద్ధికి సహక రించాలని ఓటర్లను కోరారు. ఓడిపోయే పార్టీకి ఓటు వేయొద్దని ఓటు చాలా విలువైనది అందుకే గెలిచే పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి కారు గుర్తుకు వేసి జనార్దన్ రెడ్డిని మూడో సారి ఎమ్మెల్యేగా అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు కార్యక్రమంలో గడ్డం మాసన్న మంచెలా పర్వతాలు కాశి విశ్వనాథ చింతసత్తి పరశురాములు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వనపర్తి

శుక్రవారం | నవంబర్ 17, 2023 | www.navatelangana.com

మాజీ మంత్రి జూపల్లి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి



వీపనగండ్ల : కొల్లాపూర్ శాసనసభ ఎన్నికల్లో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి కార్యకర్తలకు సూచించారు. గురువారం ఉమ్మడి మండలంలోని వెలగొండ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ , ఉమ్మడి మండల మాజీ జెడ్పీటీసీ కృష్ణ ప్రసాద్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మహిళ జిల్లా అధ్యక్షురాలు శ్రీలత కొప్పునూరు మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్ మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ హయాంలోని రైతులకు సాగునీరు, మార్కెట్ గోదాంల నిర్మాణం, సీసీరోడ్లు డ్రైనేజీలు, గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు చేసి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు కొల్లాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు చెయ్యి గుర్తుకు ఓటు వేసి ఓట్లు వేయించి అధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, నాయకులు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



వనపర్తి రూరల్ : అనపర్తి జిల్లా పరిధిలోని పెద్దమందడి మండలం ముందర తండాలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం చేశారు. మెగా రెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి శారదమ్మ ఆ గ్రామ సర్పంచ్ జయంతి గ్రామస్తులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టినటువంటి గ్యారంటీలను కడప గడపకు వివరించారు.పదేళ్లలో బీఆర్ఎస్ వైఫల్యాలను గ్రామ స్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెబ్బేరు మాజీ జెడ్పీటీసీ కాంగ్రెస్లో చేరిక

వనపర్తి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో గురువారం పెబ్బేరు మండలానికి చెందిన జెడ్పీటీసీ కేశపాక ప్రకాష్ మెగా రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పెబ్బేరు నాయకులు శ్రీరంగాపురం రామచంద్ర రెడ్డి పి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా.. కాంగ్రెస్ ప్రచారం

ఆత్మకూరు : పట్టణంలోని వివిధ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం కొనసాగించారు. ఆరో వార్డులోనే ఆంజనేయస్వామి దర్శనం చేసుకుని ప్రచారం ప్రారంభించారు . .ప్రచారం నిర్వహిస్తూ ఆరు గ్యారెంటీ పథకంను ప్రజలకు వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ ,పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, గాలి పంపు శ్రీనివాసులు ,నాగేష్ ,బాలగౌడ్, శ్రీను ,మల్లేష్ ,రహెమతుల్ల, రామకృష్ణ ,నిరంజన్, తదితరులు పాల్గొన్నారు. లిఅమర చింత లో..లిపట్టణంలోని నాలుగో వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం కొనసాగించారు .ఈ సందర్భంగా పార్టీల పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అయూభ్ ఖాన్, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ ,బాలకృష్ణ, బాలరాజు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి మహొత్సవం

ఆత్మకూరు : అమరచింత పట్టణంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్టాపన మహొత్సవం ఘనంగా నిర్వహించారు . ఇట్టి కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయ్ ప్రకాష్ రెడ్డి , టీపీసీసీ కల్లుగీత సంగంరాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ ఖాన్ ,మున్సిపల్ చైర్మన్ మంగమ్మా నాగభూషణం గౌడ్, నిర్వాహకులు, ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మెగారెడ్డి గెలవాలని యువకుడి పాదయాత్ర

వనపర్తి రూరల్ : వనపర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మేఘారెడ్డి ఘనవిజయం సాధించాలని రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని చిలిమిళ్ళ గ్రామానికి చెందిన గోవిందనే యువకుడు గురువారం పెబ్బేరు నుంచి అలంపూర్ జోగులాంబ అమ్మవారి ఆలయం వరకు పాదయాత్రగా బయలుదేరాడు. ఈ పాదయాత్రను మెగా రెడ్డి జెండా ఊపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా గెలుపు కోసం పాదయాత్ర చేసే నీకు నేను ఎల్లప్పుడూ అండదంటగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు

బీఎస్పీని గెలిపించాలి

- బసిరెడ్డి సంతోష్ రెడ్డి ప్రచారం

మదనాపురం : బహుజనులకు రాజ్యాధికారం రావాలంటే బీఎస్పీని గెలిపించాలని దేవరకద్ర నియోజకవర్గ ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బసిరెడ్డి సంతోష్ రెడ్డి కోరారు. మదనాపురం మండలంలోని దుప్పల్లి, అజ్జకోలు గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. అందరూ విద్యావంతులై సమాజానికి ఉపయోగపడాలనే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కల అని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బురాన్, నియోజకవర్గ నాయకులు కురుమన్న, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి

• పోలీస్ అబ్జర్వర్ రాజీవ్ మల్హోత్ర



వనపర్తి రూరల్ : ఓటర్లు తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని పోలీస్ అబ్జర్వర్ రాజీవ్ మల్హోత్ర సూచించారు. గురువారం నియోజకవర్గంలో పారదర్శకంగా.. నిస్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు.. వనపర్తికి ఎన్నికల పరిశీలకులుగా ముగ్గురు అధికారులు వచ్చారని, జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికల పరిశీలకులు జిల్లా పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పోలీస్ అబ్జర్వర్ రాజీవ్ మల్హోత్ర ఈయన లక్నోలో డీఐజీ స్థాయిలో విధులు నిర్వహిస్తూ పోలీస్ అబ్జర్వర్ గా వనపర్తికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ శాతం పెరిగే విధంగా ఓటరు తాను నిర్భయంగా వచ్చి తన ఓటు హక్కును నచ్చిన వ్యక్తికి వేసుకునే విధంగా కృషి చేయాలని, అదేవిధంగా ప్రతి పోలింగ్ బూత్ దగ్గర భద్రత ఏర్పాట్లు చేయాలని అన్నారు. నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. పోలింగ్ బూత్ కు 100 మీటర్ల దాటిన తర్వాత వాహనాలను ఆపే విధంగా పార్కింగ్ ఏర్పాటు చేయాలని, వికలాంగులను లైన్లో కాకుండా నేరుగా బూతులోకి వెళ్లే విధంగా చూడాలని అన్నారు. ఎన్నికల ప్రచారం నవంబర్ 28 తారీకు 5 గంటల వరకు ప్రచారం చేసుకోవచ్చని, ఆ తర్వాత ఎలాంటి ప్రచారం చేయకూడదని ఎస్పీ రక్షిత కె మూర్తి కి ఆదేశించారు. జనరల్ అబ్జర్వర్ గా సోమేశ్ మిశ్రా మాట్లాడుతూ ఎన్నికలు సుహృద్భావ వాతావరణంలో నిష్పక్షపాతంగా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహిం చేందుకు కృషి చేయాలని అన్నారు. ఎన్నికల వ్యాయ పరిశీలకులుగా రాజేంద్ర సింగ్ మాట్లాడుతూ రోజురోజుకు ఎన్నికల భయం పెరిగిపోతున్న తరుణంలో ఒక్కో అభ్యర్థికి 40 లక్షల వరకు ఖర్చు చేసుకునే సదుపాయం ఎన్నికల కమిషన్ కల్పించిందని , ఈ వ్యాయాన్ని లెక్కించి ఎన్నికల కమిషన్కు పంపించేందుకు తను కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ ముగ్గురు అబ్జర్వర్లు తమ మొబైల్ నెంబర్లను ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఈ సమయంలో అందుబాటులో ఉంటామని ఒకవేళ ఈ సమయంలో క్షేత్రస్థాయిలో పర్యటనకు వెళ్లినట్లయితే సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ఐ డీ ఓ సీ కార్యాలయంలో అందుబాటులో ఉంటామని తెలిపారు. ప్రజలు ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఎలాంటి సమస్యలైనా ఫిర్యాదులైన ఉన్నట్లయితే స్వయంగా వచ్చి సంప్రదించాలని కోరారు. ఈ ఫోన్ నెంబర్ ద్వారా 24 గంటలు అందుబాటులో ఉంటామని నిర్భయంగా మీరు ఫోన్ చేయవచ్చునని తెలిపారు . సోమేశ్ దసరా ఐపీఎస్ నెంబర్ 8520012 871, వ్యాయా పరిశీలకులు రాజేంద్ర సింగ్ ఫోన్ నెంబర్ 8520012 872 ,పోలీస్ అబ్జర్వర్ రాజు మల్హోత్రా ఫోన్ నెంబర్ 9026953688 కు సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల పరిశీలకుల పర్యవేక్షణలో ఎన్నికల నిబంధనలు అమలు చేస్తూ జిల్లాలో ఈ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు, వనపర్తి డీఎస్పీ ఆనంద రెడ్డి ,వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ , కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డి ,ఆత్మకూరు సీఐ రత్నం,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ ,ఎస్సై రామరాజు తదితరులు పాల్గొన్నారు.తంతంతంత

కొనసాగుతున్న బీఆర్ఎస్ ప్రచారం





ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలలో బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపన్నపేట కద్ర బొగ్గులోని తండా, భవిసింగ్ తండా బాలకృష్ణాపురం ,మూలమల్ల, పింనెంచర్ల గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇదివరకు చేసిన పనులు, అభివృద్ధి పథకాలను వివరించారు. అదేవిధంగా చేపట్టబోయే పథకాల ను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఆత్మకూరు పట్టణంలోని ఇందిరానగర్ కు చెందిన ఎర్రగోళ్ల సోదరులు, బోగ్గులోని తండాలో పలువురు బీఆర్ఎస్లో చేరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ,జెడ్పీటీసీ శివరంజని, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు ,కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ,పట్టణ అధ్యక్షుడు జానకి రాములు, నాయకులు గడ్డమీద శ్రీనివాసులు ,గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్ రెడ్డి, అనిల్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీరంను మరొసారి గెలిపించాలి..

వీపనగండ్ల : మండలంలోని పుల్గర్ చర్ల, తూంకుంట బొల్లారం, గోపాల్ దిన్నె, రంగవరం కల్వరాల పలు గ్రామాలలో బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డిని ఎన్నికల్లో మరొకసారి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎద్దుల సురేందర్ రెడ్డి, మాజీ తుంకుంట సింగిల్ ఉండే చైర్మన్ రవీందర్ రెడ్డి, ఎండి సర్దార్ కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం ఆధ్వర్యంలో అభివృద్ధి చెందిందని మరొకసారి ఆయన్ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయకుమార్, రఘునాథ్ రెడ్డి మాజీ ఎంపీటీసీ వెంకటేష్, రవీందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, లక్ష్మయ్య బిచ్చన్న శేఖర్, కోటి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విస్తృత ప్రచారం ..

మదనాపురం : దేవరకద్ర నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డిని మూడోసారి కూడా ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన సతీమణి ఆల మంజూల కోరారు. గురువారం మదనాపురం,దుప్పల్లి గ్రామాలలో ఆల వెంకటేశ్వర్ రెడ్డి గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రచారంలో మేనిఫెస్టో పథకాలపై అవగాహన కల్పించారు. వివిధ పార్టీల నుండి వచ్చిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.అంతకు ముందు మహిళలు ఆల మంజూలను ఘనంగా సత్కరించారు.యువకులు,మహిళలు నృత్యాలతో అలరిస్తూ ప్రచారాన్ని అబ్బురపరిచారు. కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనంత్ జయంతమ్మ శివకేశవ రెడ్డి,ఎంపిపి జన్ను పద్మావతమ్మ వెంకట్ నారాయణ,జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, పార్టీ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, మాజీ అధ్యక్షులు వడ్డే రాములు,మహిళా అధ్యక్షురాలు జక్కుల అనురాధ నాగన్నయాదవ్,మహిళా మండలి మాజీ అధ్యక్షురాలు అనంత్ అర్చనఅచ్యుతరెడ్డి,సర్పంచులు రామ్ నారాయణ, శివశంకర్,శ్రావణిజమ్ములు, ఉపసర్పంచ్ మనివర్ధన్,ఎంపిటిసి సరస్వతి రాంచందర్,మాజీ ఎంపిటిసి మాసన్న యాదవ్,నాయకులు వెంకట్ నారాయణ,నాగన్న యాదవ్,వాసిరెడ్డి, సత్యనారాయణ,రాజవర్ధన్ రెడ్డి, భరత్ రెడ్డి, ప్రవీణ్ చారి,లక్ష్మి నారాయణ,వెంకటేష్, రవీందర్ రెడ్డి,బాలకృష్ణ, శ్రీనివాసులు, యువకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

మహారాజ శ్రీ రెండవ అదనపు జూనియర్
సివిల్ జడ్జి వనపర్తి హైకోర్టు
O.S.NO.285 of 2022
Between:
శ్రీమతి కవిత మరియు ఇతరులు
.....వాదులు
మరియు
యం.రాజేష్ కుమార్ మరియు ఇతరులు
.....ప్రతివాదులు
ఇందు ములముగా తెలియ చేయునది ఏమనగా పై దావాలోని వాదులు తమ యొక్క వారసత్వపు ఆస్థిలో భాగము కొరకై పై ప్రతివాదులైన మీపై భాగ పరిష్కార కేసు వేసు యున్నాడు. కాని ప్రతివాదులైన 3) కావలి కొండన్న S/O కావలి పెంటన్న 4)కావలి నరేష్ S/O కొండన్న 5)కావలి గట్టన్న S/O పెంటన్న,6) కావలి ఆంజనేయులు S/O చిన్నయ్య 7) కావలి నారమ్మ W/O కావలి చెన్నయ్య 8)కావలి మన్నెం S/O చిన్నయ్య, 9) కావలి లక్ష్మయ్య S/O వెంకటయ్య 10) కావలి చంద్రాయుడు S/O వెంకటయ్య, 11) కావలి నాగన్న S/O కావలి రాములు,12)కావలి కృష్ణయ్య S/O రాములు, 13) నర్సింహ్మ S/O రాములు, 14)కావలి చిన్న కొండన్న S/O రాములు, 15) కావలి పెద్ద కొండన్న S/O రాములు, 16)కావలి రాజు S/O శాంతన్న అందరి నివాసము గట్ల ఖానాపూర్ గ్రామము, పెద్ద మందడి మండలం, వనపర్తి జిల్లా అయిన మీరు కోర్టు వారు ఎన్ని పర్యాయాలు నోటీసులు పంపినను అవి మీకు తామీలు కాకుండ చేయుచున్నారు కావున ఈ పత్రిక ముఖముగ తెలియజేయునది ఏమనగా పై కేసు వాయుదాను తేది: 23.11.2023 రోజున తమరి యొక్క అపీయరెన్స్ కొరకై వెసి యున్నారు కావున ఆ దినాం. మీరు కాని మీ యెక్క ప్లీడరు ద్వారా కాని ఉదయం.10:30 ని॥లకు పై కోర్టు వారి యెదుట హాజరు కాగలరు. లేని యెడల మీ పరోక్షమున కేసు తీర్మానించబడును. ఇది మహారాజ శ్రీ రెండవ అధనపు జూనియర్ సివిల్ జడ్జి, వనపర్తి కోర్టు వారి ఉత్వరులతో.
ఇట్లు
S.Veknateshwar Reddy
Dinesh Reddy,Thirupathiaiah
Smt V.R. Renuka,Waheed
Advocates
Wanaprthy

రాజకీయ పార్టీలు సహకరించాలి

- ఎన్నికల పరిశీలకులు చౌహాన్



నారాయణపేటటౌన్ : నవంబర్ 30న నిర్వంచనున్న ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు బీ పీ చౌహాన్ అన్నారు. గురువారం ఆర్డీఓ కార్యలయ సమావేశ మందిరంలో పోలీసు పరిశీలకులు బీఎస్ ధ్రువ వ్యయ పరిశీలకులు అభిషేక్ దేవల్‌తో కలిసి కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎస్పీ యోగేష్ గౌతం రాజకీయ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు, ప్రతిని ధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ ఇప్పటివరకు తెలిపిన అంశాలను పూర్తిగా అభ్యర్థులు పాటిస్తూ ఎన్నికలలో ఎలాంటి గొడవలకు, శాంతి భద్రతలకు భంగం కలగకుండా అభ్యర్థులు సహక రించాలన్నారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు భావిస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయుటకు సహక రించాలన్నారు. ఎలాంటి అనుమతి కావాలన్నా ముందస్తుగా తీసుకోవాలన్నారు. మాక్‌పోల్ ఏ విధంగా నిర్వహించబడుతుందో కమిషనింగ్ ద్వారా తెలుపుతుందని అన్నారు. పోలీసు పరిశీలకులు మాట్లాడుతూ పోటీ చేయు అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ సహకరించాలన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు జరుపుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ఖర్చు పరిశీలకులు మాట్లాడుతూ అభ్యర్థి చేతి పుస్తకంలో పొందుపరిచిన ఖర్చులు వివరాలు, ఏ విధమైన ఖర్చులు, ఏ విధంగా నివేదించాలి అని పొందుపరచడమైనదని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రతి రాజకీయ పార్టీ బూత్‌లు ఏజెంట్లను నియమించుకోవాలని తెలిపారు. ఇంటింటికీ స్లిప్పుల పంపిణీలో సహకరించాలన్నారు. మద్యం నగదు పంపిణీపై సమాచారం అందితే కంట్రోల్ రూమ్ సి విజిల్ ద్వారా తెలుపవచ్చునారు. ఈ సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతు ఎన్నికల ప్రచార వాహనాలకు, గ్రామాలలో, డోర్ టు డోర్ ప్రచారం చేయువారు ముందస్తు పోలీసువారికి సమాచారం ఇవ్వాలని వారికి తగిన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రచార సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని, ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఇతర రాష్ట్రాల నుండి పోలీస్ ఫోర్స్, కేంద్ర సాయుధ బలగాల కంపెనీలు వస్తున్నాయని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి కంప్లైంట్ చేయాలంటే పోలీస్ అబ్జర్వర్ కి కంప్లైట్ చేయొచ్చు అని, లేదా సి విజిల్ 1950 టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.సహాయ ఖర్చు పరిశీలకులు మాట్లాడుతు ఎన్నికల కొరకుప్రత్యేక అకౌంట్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఖర్చులు ఇదే ఖాతా నుంచి లావాదేవీలు జరపాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ రాంచందర్ సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీ అభ్యర్థులు,ప్రతినిధులు మహబూబ్ అలీ, బీజేపీ మనోహర్, ప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ విశ్వజిత్, గండం వినోద్ కే. రాజవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్, చిట్టెంపర్నికా రెడ్డి కాంగ్రెస్, ఇర్ఫాడ్ డీ.ఎస్.పీ,రాజేందర్‌రెడ్డి స్వతంత్ర, ప్రతినిధులు పాల్గొన్నారు.

రెండో రాండమైజేషన్ విజయవంతం

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి : నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పీఓ లు, ఏపీఓలను వనపర్తి నియోజకవర్గ సాధారణ పరిశీలకులు సోమేష్ మిశ్రా,కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సమక్షంలో గురువారం ఉదయం ఐ.డీ.ఓసీ లోని ఎన్. ఐ.సీ హాల్లో ఆన్లైన్ వెబ్ ద్వారా రెండవ ర్యాండమైజేశన్ పూర్తి చేశారు. వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి పోలింగ్ సిబ్బంది కేటాయింపు పూర్తయినట్లు కలెక్టర్ తెలిపారు. మూడో ర్యాండమైజేషన్ ద్వారా సిబ్బందికి పోలింగ్‌స్టేషన్ లు కేటా యించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో మొత్తం 296 పోలింగ్ కేంద్రాలకు, 20 శాతం అదనపు సిబ్బందితో కలుపుకొని 347 మంది పీ.ఓలు, అంతే మొత్తంలో ఎ.పీఓలు, ఇద్దరేసి ఓపీఓలతో ఒక పోలింగ్ టీం ఉంటుందని తెలిపారు.ఎంపికైన సిబ్బందికి త్వరలో మరోవిడత శిక్షణా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ.డీ. యం. విజయ్, కలెక్టరేట్ ఏఓ భానుప్రకాష్ ఉన్నారు.



ధాన్యం సేకరణలో ఇబ్బందులు కల్గించొద్దు

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వానాకాలం వరి ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం సేకరించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తరుగు పేరుతో రైతులకు ఇబ్బందులకు గురిచేస్తే అధికారులపై కఠిన చర్యలు తప్పవని, తేమశాతం, నాణ్యతా ప్రమాణ పరీక్షలు, ధాన్యం సేకరించిన అనంతరం రైతుల ఖాతాలలో సకాలంలో డబ్బులు చెల్లించాలని ఆదేశించారు. ధాన్యం సేకరణలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో తేమ పరిశీలనా యంత్రాలను, ప్యాడీ క్లీనర్స్ సిద్ధం చేసుకొని, రైతులకు సరిపడ గన్నీ బ్యాగులను అందించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వ్యవసాయ అధికారులు, పీపీసీ సెంటర్ ఇన్‌చార్జీలు సక్రమంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఏఈఓలు రైతు పండించిన పంటను కోనుగోలు సమయంలో రైతులకు ఇచ్చేటోకెన్‌ల ఆధారంగా ధాన్యం సేకరణ చేయాలన్నారు. రైతు దగ్గర నుంచి ధాన్యం సేకరించిన వెంటనే మద్దతు ధర చెల్లించాలన్నారు. డీఆర్ డీవో, ఐకేపీ, మెప్మా అధికారులు ఎప్పటికప్పుడు ఎటువంటి ఇబ్బందులు రాకుండా కేంద్రాలను విజిట్ చేసి ఎవరికీ ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల దగ్గర నుంచి ప్రభుత్వమే వరి ధాన్యానికి కనీస మద్ధతు ధర క్వింటాల్‌కు గ్రేడ్ ఏరకానికి రూ. 2203, సాధారణ రకానికి రూ. 2,183 చెల్లిస్తోందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం నిర్ధేశించిన నిబంధనల ప్రకారం ధాన్యంలో తేమ 17 శాతం కంటే తక్కువ ఉండేటట్టు చూసుకోవాలన్నారు. చెత్త, తాలు, మట్టిపెడ్డలు, రాళ్లు ఎక్కువ రాకుండా పరీక్షించి, ధాన్యం కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. ధాన్యం సేకరణలో తరుగు ఉందని చెప్పకుండా నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని, విధుల్లో అలసత్వం వహిస్తే కటిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యం నిలువ ఉన్న కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు, ధాన్యం మిల్లులకు తరలించడానికి తగినంత వాహనాలను , హమాలీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కల్లం నుంచి నేరుగా ధాన్యాన్ని మిల్లులకు తరలించరాదని, ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకే తీసుకురావాలన్నారు. ధాన్యం తూకం వేసిన తరువాత రైతులు విధిగా రశీదులు పొందాలన్నారు. రైతులు ధాన్యం అమ్ముకోవడంలో ఏవైనా సమస్యలు ఎదురైతే సంబంధిత పౌర సరఫరాల అధికారులను, ఆర్డీవో, తహసీల్దార్‌లను లేదా సంబంధిత వ్యవసాయాధికారులను సంప్రదించవచ్చన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి జిల్లా కేంద్రాలకు ధాన్యం రాకుండా చెక్ పోస్ట్ లలో నిఘా ఉంచాలని ఆదేశించారు. అనంతరం ఏఈఓలకు, ఐకేపీ, మెప్మా, సహకార పరపతి కేంద్రాల నిర్వాహకులకు పీపీటీ ద్వారా శిక్షణా నిర్వహించారు. ఈ సందర్భంగా 20, 23, 24 వానాకాలం (ఖరీఫ్) ప్యాడీ ప్రొక్యూర్ మెంట్ అవగాహన శిక్షణా శిబిరానికి సంబంధించిన పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు, (రెవెన్యూ) డీఆర్ డీఓ జిల్లా ఇన్‌చార్జీ అధికారి కాంతమ్మ, జిల్లా సివిల్ సప్లై అధికారి రేవతి, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్ప, జిల్లా వ్యవసాయశాఖ అధికారి గోవింద నాయక్, కో ఆప్ రేటివ్ అధికారి ప్రసాద్ రావు, ఏఈఓలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు



నారాయణపేటటౌన్ : జాతీయ న్యాయ సేవాధికార ఆదేశాలకు నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆధ్వర్యంలో నారాయ ణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని ఉడుమలగిద్ద, లింగారెడ్డిపల్లి గ్రామా లలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్, డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ కే. లక్ష్మిపతి గౌడ్, పారాలీగల్ వాలంటీర్ రూపిక ముఖ్య అతిథులుగా హాజరై అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా సురేష్, లక్ష్మిపతి గౌడ్ మాట్లాడుతూ భారత న్యాయ వ్యవస్థ మరియు రాజ్యాంగం న్యాయం అందరికీ అందాలనే ఉద్దేశంతో డిఫెన్స్ కౌన్సిల్ వ్యవస్థ వచ్చిందని, ఈ వ్యవస్థ ద్వారా పేదలైన ప్రతి ఒక్కరూ న్యాయం పొందవచ్చని తెలిపారు. చట్టాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ట్రాఫికింగ్, కమర్షియల్ లైంగిక దోపిడీ బాధితులు, అనైతిక ట్రాఫిక్ (నివారణ) చట్టం, లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం (పిఓసిఎస్ఓ) సామాజిక రక్షణ ఆంశంపై అవగాహన కల్పించారు. బాల కార్మికుల నుంచి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ వ్యవస్థలు, పథకాలపై వివరిస్తూ ప్రపంచంలో 152 మిలియన్ల బాల కార్మికులు ఉండగా 72 మిలియను ప్రమాదకర పనిలో ఉన్నారన్నారు. ఇళ్ల నుంచి పారిపోయిన బాలలు కార్మికులుగా తయారు కావడానికి గల కారణాలు, బానిసలుగా మారడం, బాలల హక్కుల దుర్వినియోగం, పిల్లల అక్రమ రవాణాలు, ఆరోగ్యం, విద్యకు సంబంధించి అవగాహన కల్పించారు. ఈ క్రమంలో గ్రామాల పంచాయత్ సెక్రెటరీస్, పారాలీగల్ వాలంటీర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఆకట్టుకున్న యువ పార్లమెంట్

బిజినేపల్లి : పార్లమెంట్ వ్యవహారాల శాఖ, నవోదయ విద్యాలయ సమితి సంయుక్త నేతృత్వంలో వట్టెం నవోదయ విద్యాలయంలో గురువారం సాయంత్రంయూత్ పార్లమెంట్ కార్యక్రమం ఆహు తులను ఆకట్టుకుంది. యూత్ పార్లమెంట్ కన్వీనర్ వడ్ల భాస్కరాచారి ప్రారంభోపన్యాసం యూత్ పార్లమెంట్ ముఖ్యోద్దేశ్యం, విధి విధానాలు వివరించారు. విద్యార్థిని, విద్యార్థులు ప్రధానమంత్రి, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, వివిధ శాఖల మంత్రులు, ప్రతిపక్ష నాయకుల విషదారణతో, ఆహా భావాలతో అద్భుతంగా తమ తమ పాత్రలను పోషించారు. నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం, దివంగత స్వామినాథన్ కు నివాళి, నూతన మంత్రుల, జపాన్ పార్లమెంటరీ ప్రతినిధుల పరిచయం, ప్రశ్నోత్తరాలు, వన్ నేషన్ - వన్ ఎలక్షన్ బిల్లు ప్రవేశ పెట్టడం, మహిళా బిల్లు ఆమోదం , మణిపూర్ అల్లర్లు లాంటి అంశాలను విద్యార్థులు కళ్లకు కట్టినట్లు చూపగా హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ప్రశంసించారు. అనంతరం ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ జీ.జానకి రాములు విద్యార్థుల ప్రదర్శనను ప్రశంసించారు. వైస్ ప్రిన్సిపాల్, గణిత అధ్యాపకుడు వెంకట్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమ న్యాయ నిర్ణేతలుగా భారతి, సప్రసన్నాచార్యులు, మహమ్మద్ సుభాని లు వ్యవహరించారు. సాంఘిక అధ్యాపకులు టి.శ్రీకర్ వందన సమర్పణ చేశారు.

ఓటర్ సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటు : కలెక్టర్

కందనూలు : జిల్లాలో ఓటింగ్ శాతం పెంచే దిశగా స్వీప్ కార్యక్రమంలో భాగంగా సెల్ఫీ పాయింట్స్‌ను జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ ,ఎన్నికల అధికారి పీ. ఉదయ్ కుమార్ అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ ఐ డీ ఓ సీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పోస్టర్ ద్వారా అవగాహన కలెక్టర్ ఉదయ్ కుమార్ ఓటర్ స్వీయ చిత్రీకరణతో జిల్లా ఓటర్లకు కల్పించారు. మూడు నియోజకవర్గాల పరిధిలో ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాలలో సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటు చేసి ఓటు ఆవశ్యకతపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కలిగే విధంగా ఏర్పాటు 'ఐవీఓట్ బీకాస్ ఐ లవ్ నాగర్ కర్నూల్' అని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సివిజన్ ద్వారా ఇప్పటివరకు 99 ఫిర్యాదులు అందగా 99 ఫిర్యాదులను ఆయా రిటర్నింగ్ అధికారుల ద్వారా పరిష్కరించడం జరిగిందని, ఇప్పటివరకు ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు నాలుగు సి విజిల్ ఫిర్యాదుల నిర్ధారణగా సంబంధిత పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని,1950 ద్వారా ఇప్పటివరకు వచ్చిన 1733 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని, కాల్ సెంటర్ నోడల్ అధికారి డాక్టర్ లక్ష్మప్ప కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ వెంట లక్ష్మప్ప, స్వీఫ్ నోడల్ అధికారి కృష్ణ, నోడల్ అధికారి కార్తీక్ కుమార్, రామ్మోహన్రావు నర్సింగరావు, ఈడియం నరేష్, సిబ్బంది ఆరిఫ్, రేణుక పార్వతమ్మ, ఏపీఆర్ఓ తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

వార్త ప్రసారాలను పూర్తిస్థాయిలో రికార్డ్ చేయాలి

ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా మీడియాకు సమగ్ర సమాచారాన్ని అందించాలని కలెక్టర్ ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం నాగర్ కర్నూల్ సమీకృత కలెక్టరేట్‌లోని జి1 హాల్లో మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ)ను కలెక్టర్ ఉదయ్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. ఎంసీఎంసీ పనితీరుకు సంబం ధించిన అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎంసీఎంసీ సెల్ విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనలకు వంటివి సకాలంలో ఆమోదిస్తూ మంజూరు చేస్తున్నారా లేదా అనే విషయాన్ని ఏపీఆర్ఓతో అడిగి తెలుసుకున్నారు. వార్తా పత్రికలు, ఈ-పేపర్‌లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్కు, సోషల్ మీడియా, మూవీ హౌస్‌లు, సంక్షిప్త సందేశాలు, తదితర ఆడియో, వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసీఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదలయ్యేలా చేయాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టంచేశారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడానికి మీడియాకు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు పౌర సంబంధాల అధికారి తిరు పతయ్య, ఎంసీ ఎం సీ సభ్యులు శ్రీధర్ దినకరరావు, భాస్కర్, లక్ష్మణ్, వెంకటయ్య, పాషా శ్రీకర్, గురుబ్రహ్మేశ్వర్, శీను తరుణ్ ఉన్నారు.

